


ఎమ్మెల్యేకు మద్దతు ప్రకటిస్తున్న పెన్షనర్లు



రాయికల్: బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

# కాంగ్రెస్, బీజేపీ ప్రజా వంచక పార్టీలు

- తెలంగాణలో కేసీఆర్ సంపద సృష్టించారు
- ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు
- జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సం జయ్ కుమార్
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం



పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 8: కాంగ్రెస్, బీజేపీలవి ప్రజావంచక ప్రభుత్వాలని, రాష్ర్టాన్ని, దేశాన్ని ఏలిన ఆ ప్రభుత్వాలు ప్రజల్ని అన్ని రంగాల్లో వంచిస్తే తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి రాష్ట్రంలో సంపద సృష్టించారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో రాయికల్ మండలంలోని మూటపెల్లి, కట్కాపూర్, ధర్మాజీపేటకు చెందిన పలువురు మహిళలు, బీఆర్ఎస్ యూత్ నాయకుడు దావ సురేశ్ ఆధ్వర్యంలో తిప్పన్నపేట గ్రామానికి చెందిన 70 మంది యువకులు, తాటిపెల్లి గ్రామానికి చెందిన 100 మంది యువకులు, పలువురు బీజేపీ, కాంగ్రెస్ నుంచి బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సంపద సృష్టిస్తుంటే జీఎస్టీ పేరుతో రాష్ట్ర ఖజానాను కేంద్రం ఖాళీ చేస్తున్నదన్నారు. జగిత్యాలను జిల్లాగా మార్చడంతో కలెక్టర్ నుంచి మొదలుకొని ప్రతి ప్రభుత్వాధికారి జగిత్యాలలోనే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం వల్ల పాలన ప్రజల చెంతకు వచ్చిందని, ప్రజలకు వేగవంతమైన పాలన, సత్వర సేవలు అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పెన్షన్లు, వచ్చిన తర్వాత ఎన్ని పింఛన్లు, పింఛన్ మొత్తం ఎంత ఇస్తున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. ఆసరా పింఛన్, రైతు బంధు వంటి సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గతంలో రైతుకు రూపాయి సాయం చేయని కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి ఆడబిడ్డల పెండ్లికి తులం బంగారం ఇస్తానని ప్రచారం చేస్తుంటే ప్రజలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి పథంలో సాగుతున్నాయని, ఉద్యోగులకు సైతం దేశంలో ఎక్కడా లేని విధంగా వేతనాలను ఇస్తున్నామని, కరోనా సంక్షోభ సమయంలో కూడా ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు సకాలంలో అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. దేశంలోని 750 జిల్లాల్లో జగిత్యాల నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. నాయకులు కొత్త, పాత అనే తేడా లేకుండా క్షేత్రస్థాయిలో పనిచేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, యూత్ నాయకుడు దావ సురేశ్, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ రత్నమాల-శంకర్, నాయకులు ఆంజనేయులు, గంగారెడ్డి, రాజన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేది బీఆర్ఎస్సే

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 8: ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దేశంలో అన్ని రాష్ర్టాల్లో కెల్లా అత్యధిక పీఆర్సీ 43 శాతం ఇచ్చిందని జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో పెన్షనర్స్ ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తనను రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తనకు సంఘీభావం తెలిపినందుకు పెన్షనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవల కోసం వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు ఏడాది క్రితమే ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి కోరామన్నారు. బీఆర్ఎస్ విజయంలో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్స్ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పుప్పాల హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వీ ప్రకాశ్‌రావు, ఎండీ యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పీ అశోక్ రావు, సత్యనారాయణ, మహిళా కార్యదర్శి కరుణ, ప్రతినిధులు పురుషోత్తంరావు రాజేశ్వర్, దేవేందర్ రావు, నారాయణ, సయ్యద్ యూసుఫ్, ఎండీ ఇక్బాల్, మధుసూదన్‌రావు, మురళీధర్, ప్రసాద్, గంగాధర్, రాజ్ మోహన్, శివానందం తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో చేరిక

రాయికల్, నవంబర్ 8: మండలానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన మైనార్టీ యువత, 40 మంది యువకులు, మున్సిపల్ కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాయికల్ పట్టణ కార్యదర్శి కుర్మ ప్రేమ్‌రెడ్డి, జోగ రవి, బీజేపీకి చెందిన 20 మంది యువకులు, ధర్మాజీపేటకు చెందిన 20 మంది మహిళలు జగిత్యాలలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, మహేందర్, మోర రామ్మూర్తి, బాబా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో కలిసిరావాలి

### జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్, నవంబర్ 8: నియోజకవర్గంలో నిత్యం ప్రజల్లో ఉండే ఆర్ఎంపీ, పీఎంపీలు బీఆర్ఎస్‌తో కలిసి రావాలని జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జగిత్యాల పట్టణ ఆర్ఎంపీ, పీఎంపీలతో ఎమ్మెల్యే బుధవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం, నియోజకవర్గంలో ఉన్న ఆర్ఎంపీలు, పీఎంపీలు అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు కూసరి అనిల్, నాయకులు దాసరి ప్రవీణ్, లవంగ రాజేందర్, తిరుపతి, రవీందర్, ధనుంజయ్, ఐల్నేని రాజేశ్వర్‌రావు, వెంకటస్వామి, వెంకటరాజిరెడ్డి పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలిపించాలి

### ఎన్నికల ప్రచారంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక



ప్రచారం నిర్వహిస్తున్న దావ వసంత, రాధిక

జగిత్యాల రూరల్, నవంబర్ 8: అభివృద్ధి చేస్తున్నాం.. మరోసారి డాక్టర్ సంజయ్ కుమార్‌ను జగిత్యాల ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక అన్నారు. బుధవారం కల్లెడ గ్రామంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్యే సతీమణి రాధిక, స్థానిక నాయకులు, కార్యకర్తలు సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, సర్పంచ్ మహేశ్వర్ రావు, గ్రామాధ్యక్షుడు గంగం తిరుపతి, ప్యాక్స్ డైరెక్టర్లు లక్ష్మణ్, రాజేశం, నాయకులు హరికిషన్ రావు, పెరుక సంఘం జిల్లా అధ్యక్షుడు మంజాల అంజి, మండలాధ్యక్షుడు మంచాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజి, నాయకులు రాజు, సురేశ్, మధు, అనిల్, రమేశ్, సజన్, ప్రమోద్, సురేశ్, అంజయ్య, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా గంప కరుణాకర్ నియామకం

జగిత్యాల, నవంబర్ 8: జగిత్యాల స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా గంప కరుణాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర హైకోర్టు రిజజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి జీ నీలి మ, సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ కరుణాకర్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరి నియామకంపై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి చంద్రమోహన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## బాలికపై అత్యాచారం కేసులో కఠిన కారాగార శిక్ష

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 8: బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 6 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల అడిషనల్ సెషన్స్ జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) సుగాలి నారాయణ బుధవారం తీర్పునిచ్చారు. సీఎంఎస్ ఎస్ఐ రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం, సారంగాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న బాలికపై 2016లో అదే గ్రామానికి చెందిన పురతుల నారాయణ బెదిరించి బాలికపై అత్యాచారం చేశాడు. విషయాన్ని చెబితే ఇంట్లో వాళ్లను చంపుతానని బెదిరించాడని బాలిక తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి జగిత్యాల డీఎస్పీ కరుణాకర్ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం డీఎస్పీ భద్రయ్య కేసు విచారణ చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో పీపీ సాక్ష్యులను ప్రవేశపెట్టి నేరం రుజువు చేయడంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టు జడ్జి నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 6వేల జరిమానా విధించారు. నిందితులకు శిక్ష పడడానికి కృషి చేసిన పోలీసు అధికారులు, సీఎంఎస్ ఎస్ఐ రాజునాయక్, కానిస్టేబుల్ కిరణ్, రాజు, కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణను ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అభినందించారు.



కోనాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టం కట్టండి

### గ్రామాల్లో నాయకుల ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 8: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కోల జమున, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేశ్, ప్రధాన కార్యదర్శులు తోడేటి శేఖర్ గౌడ్, శీలం రమేశ్, ఉపాధ్యక్షులు రామకిష్టు గంగాధర్, శ్రీనివాస్ రావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్లు కోల శ్రీనివాస్, మేరుగు రాజేశం, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.